# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శనివారం | 25 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 8


### నాణ్యమైన విద్యుత్ అందించేందుకు

# ప్రభుత్వం కృషి

**తీగల గుట్టపల్లి, ఖాజీపూర్ సబ్ స్టేషన్ పనులకు భూమి పూజ చేసిన మంత్రి**



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ నియోజకవర్గంలో తీగలగుట్టపల్లి ఖాజీపూర్ గ్రామాల్లో ఐదున్నర కోట్ల రూపాయలతో నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల పలు గ్రామాలకు లోఓల్టేజీ సమస్య తీరడంతో పాటు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందుతుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తీగలగుట్టపల్లి లో 2.5 కోట్లు, ఖాజీపూర్ లో 3 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్‌లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. మెరుగైన విద్యుత్తు సేవలను అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఇప్పటికే పెరుగుతున్న డిమాండు తగినట్లు సరఫరాపై దృష్టి సారించిన యంత్రాంగం లోవోల్టేజీ సమస్యను రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని కొత్త ఉపకేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేలా కృషి చేసిన మంత్రి గంగులను తీగలగుట్టపల్లి, ఖాజీపూర్ గ్రామస్థులు శాలువాలతో సన్మానించారు.



### పుస్తక ప్రదర్శనను

# ఘనంగా నిర్వహించాలి

**కరీంనగర్ కలెక్టర్ కర్ణన్**

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జ్యోతిబాపూలే పార్కులో వచ్చే నెల 2 నుండి 8వ తేదీ వరకు పుస్తక ప్రదర్శనను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఆర్వి.కర్ణన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పుస్తక ప్రదర్శన కార్యక్రమ ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే పార్క్ లో జరగనున్న మహిళా దినోత్సవం, పుస్తక మహోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. మహిళా దినోత్సవ వేడుకలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఏడు రోజులు పాటు చర్చా గోష్టులు, మహిళా సాధికారత, బాలికా విద్య తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పిల్లల్లో సృజనాత్మక కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని, విద్యార్థుల్లో పుస్తక పఠనం పట్ల అవగాహన పెంచాలని, పుస్తక సమీక్షలు జరపాలని కోరారు. కవులు, రచయితలు సాహిత్య చర్చలు జరపాలని తెలిపారు. సాహితీ ప్రముఖులతో ముఖాముఖి కార్యక్రమం, వారి సాహిత్యాన్ని కొత్త తరానికి పరిచయం చేయాలని కోరారు. ఈ పుస్తక ప్రదర్శనలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ గురుకులాలు, వసతి గృహాలకు చెందిన విద్యార్థులు పాల్గొనేలా చూడాలన్నారు. పుస్తక మహోత్సవం సందర్భంగా జిల్లాలో సాహిత్య రంగంలో కృషి చేసిన విశిష్ట వ్యక్తుల పేర్లతో జీవన సాఫల్య పురస్కారం, ఇతర పురస్కారాలతో సాహితీవేత్తలను గౌరవించనున్నట్లు కర్ణన్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు గరిమా అగర్వాల్, జివి.శ్యామ్ ప్రసాద్‌లాల్, జిల్లా పరిషత్ సీఈవో ప్రియాంక, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, మెప్మా పిడి రవీందర్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మధుసూదన్, కలెక్టరేట్ ఏవో డాక్టర్ నారాయణ, డిడబ్ల్యు ఓ సబిత, హైదరాబాద్ బుక్ ఫేర్ ఉపాధ్యక్షులు కోయ చంద్ర మోహన్ . సాహితీవేత్తలు అన్నవరం దేవేందర్, గాజుల నాగభూషణం, నంది శ్రీనివాస్, లక్ష్మణరావు, వైరాగ్యం ప్రభాకర్, బసవేశ్వర్, మడిపెల్లి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీపద్మావతీ వేంకటేశ్వరస్వామిల కళ్యాణోత్సవం



తిమ్మాపూర్, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని శ్రీ ఆండాళ్ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ 44వ అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ పద్మావతీ వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితులు సముద్రాల పురుషోత్తమాచార్యులు, గోవర్ధన వేంకటాచార్యులు, గోవర్ధన శ్రీకాంత్ ఆచార్యులు, అర్చకుల బృందం ఆధ్వర్యములో స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం వేద మంత్రాల సాక్షిగా అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం ఉదయము శ్రీ మృత్యుంజయ మహాదేవ దేవాలయం నుండి సంప్రదాయం ప్రకారం స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, శారే సమర్పించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు నూతన పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలను అలంకరించి కళ్యాణ మండపంలో అర్చకుల వేదమంత్రాలతో కన్నుల పండువగా శ్రీ పద్మావతీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిం చారు. అనంతరం సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, మహాత్మానగర్ సర్పంచ్ జక్కని శ్రీవాణి రవీందర్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్, శ్రీ మృత్యుంజయ మహా దేవాలయ ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, ఇరిగేషన్, ఎస్సారెస్పీ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# రేకుర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మహర్దశ

**రాష్ట్రంలోనే ప్రసిద్ధ ఆలయంగా తీర్చిదిద్దుతాం: మంత్రి గంగుల కమలాకర్**

7 లో



## స్ఫూర్తి పాఠశాలలో శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



పెద్దపల్లి, ఫిబ్రవరి 24 (మనం ప్రతినిధి): మాజీమంత్రి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఆరెల్లి కిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమం ఇంచార్జ్ శనిగారపు శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీనుబాబు ఇలాంటి పుట్టిన రోజులు మరోన్నో జరుపుకోవాలని, మంథని నియోజకవర్గంలోని ప్రజలకు అండగా ఉండాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కాశిపాక ప్రశాంత్, బొంకూరి సురేందర్(సన్నీ),పెద్దపల్లి మండల ప్రధాన కార్యదర్శి అరగొండ రాజ్‌కుమార్, పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ నాయకులు తమ్మడబోయిన రాజ్‌కుమార్‌యాదవ్, మంథని బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బండారి ప్రసాద్, ఉప సర్పంచ్ ఎలిగేటి నరేష్, మంథని మండల యూత్ ఉపాధ్యక్షులు కొయ్యల దేవేందర్, గొల్లపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీలకు
# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థిని ఎంపిక

### విద్యార్థినిని అభినందించిన విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్




పెద్దపల్లి ,ఫిబ్రవరి 24(మనం ప్రతినిధి): రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీలకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థిని ఎంపిక కావడంతో విద్యార్థిని కొలకాని అక్షయను విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లిలో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ తెలంగాణ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా 400మీటర్ల రన్నింగ్ పోటీలలో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని కొలకాని అక్షయ అద్భుత ప్రతిభ కనబర్చి, ఫిబ్రవరి 25,26వ తేదీలలో హన్మకొండలోని నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ పుష్పగుచ్చం అందించి రాష్ట్ర స్థాయిలో కూడా విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి గట్టయ్య, కరస్పాండెంట్ రజనీశ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఐఐటీ నవీన్, రజియుద్దీన్‌లు విద్యార్థిని అభినందించారు.

## భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని కష్టపడాలి



ధర్మపురి,ఫిబ్రవరి 24 మనం న్యూస్ ః ప్రతి ఒక్కరూ భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని దానికి అనుకూలంగా కష్టపడాలని ఇంపాక్ట్ ట్రైనరైన ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ అన్నారు. ధర్మపురి మండలం మగ్గిడి గ్రామానికి చెందిన సంక్షేమశాఖ మోడల్ పాఠశాలలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంపాక్ట్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష కళాశాల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇరవై ఐదు ఏళ్ళు వచ్చేవరకు కష్టపడితే 60 నుండి 70 ఏళ్లు సుఖపడొచ్చని,25 ఏళ్లు సుఖపడితే తదుపరి జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఎక్కడ పుట్టామన్నది ముఖ్యం కాదని, ఎక్కడికి చేరుకుంటామనేదానిపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రవీందర్, అధ్యాపకులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



మెట్‌పల్లి, ఫిబ్రవరి 24 (మనం న్యూస్)ః మెట్‌పల్లి పట్టణంలోని 25వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం అదే వార్డులో ఉన్న విఠలేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని వార్డు ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. వార్డులో నడవలేని వారు వృద్ధులు కంటి పరీక్షలు చేయించుకునేందుకు వీలుగా, వాహనాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ సిబ్బందికి, ఆశ వర్కర్లకు సూచించారు. అలాగే విఠలేశ్వర ఆలయ అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుండి పది లక్షల రూపాయల నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిని చంద్రశేఖర రావు, కౌన్సిలర్ మర్రి సహదేవ్, పిప్పర రాజేష్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

### రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి



చిగురుమామిడి,ఫిబ్రవరి 24,(మనం న్యూస్) : రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి అన్నారు. మండల రైతు వేదికలో అన్ని గ్రామాల రైతు బంధు సమితి కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి, ఆయిల్ పంటలపై రైతులు దృష్టి సారించి అధిక దిగుబడులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మెంబర్ సాంబరి కొమురయ్య, ఏవో రంజిత్‌రెడ్డి, రైతు బందు సమితి కోఆర్డినేటర్ పన్యాల భూపతిరెడ్డి, బొమ్మనపల్లి కోఆర్డినేటర్ తాడ శ్రీనివాస్‌రెడ్డి, ఉల్లంపల్లి కోఆర్డినేటర్ ఫతెమ్ రవీందర్, సుందరగిరి కోఆర్డినేటర్ చీకోటి రమణయ్య, రామచంచ కో ఆర్డినేటర్ సిద్దంకి రాజమల్లు, కొండాపూర్ కోఆర్డినేటర్ నర్ర రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మల్లేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



చిగురుమామిడి, ఫిబ్రవరి 24,(మనం న్యూస్) : మండలంలోని ఉల్లంపల్లి గారమంలో శుక్రవారం శ్రీ మల్లేశ్వర స్వామి గుడి నిర్మాణానికి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ చెప్యాల మమత శ్రీనివాస్‌గౌడ్‌లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రజకులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఆలయ నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదిక పూర్తి చేయాలని సూచించారు. రజక యువసేన సంఘం నాయకులు చట్ల తిరుపతి మాట్లాడుతూ గ్రామంలోని పెద్ద చెరువు గండి వద్ద ఉన్న స్థలంలో రూ. 15 లక్షల నిధులతో ఈ గుడి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ఎంపీపీ సహయ సహకారాలతో గుడి నిర్మాణం వెంటనే పూర్తి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ సుధాకర్‌ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రావుల రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త కైలాసం, బీఆర్ఎస్ పార్టీ మండలాద్యక్షుడు మామిడి అంజయ్య, ఉప సర్పంచ్ పోలోజు వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్ట్ జేరిపోతుల వెంకటస్వామి, న్యాయవాది బెజ్జంకి రాంబాబు, గ్రామ అద్యక్షుడు చట్ల అంబేద్కర్, యువజన సంఘం గ్రామశాఖాద్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్, యువజన సమితి అధ్యక్షులు చట్ల తిరుపతి, ఉపాధ్యక్షుడు రవి, వార్డు సభ్యులు కోల సాయిలు, రావుల రవీందర్, నాయకులు రమేష్, సంపత్, కొలిపాక రమేష్, రాజయ్య, చట్ల సమ్మయ్య, రాజయ్య, రాజు, ప్రసాద్, ధర్మయ్య, రమేష్, రవీందర్, చట్ల చంద్రయ్య తదితరులు ఉన్నారు.



# తపాలా ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలి



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 24,(మనం న్యూస్) : పోస్టల్ డైరెక్టరేట్ ఢిల్లీ కార్యాలయంలో పనిచేస్తున్న తపాల శాఖలో కింది స్థాయి ఉద్యోగులకు ఆచరణకు సాధ్యం కానీ లక్ష్యా లను విధిస్తూ వేధింపులకు పాల్పడటం మానుకోవాలని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉకంటి మహేందర్ ఖండించారు.శుక్రవారం పట్టణంలోని తపాల కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాల శాఖలో నెట్ వర్క్ సమస్యలను తొలగించి ప్రజలకు అనువైన సేవలందించడానికి తపాల శాఖ ఉద్యోగులు అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జీడీఎస్ రాష్ట్ర నాయకులు నగేష్, గ్రూప్‌సీ అధ్యక్షులు ఇల్లందుల సమ్మయ్య, గ్రూప్‌డి కార్యదర్శి సంపతి, జీడీఎస్ అధ్యక్షులు ఎర్ర రాజు, నాయకులు పత్తి అమర్నాథ్‌రెడ్డి, శారద, సునీల్, సురేష్, కృష్ణారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, గణేష్, స్వామి, సతీష్, శ్రీధర్‌రెడ్డి, సంపత్, రాజయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 24,(మనం న్యూస్) : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ కోట్ల వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కమ్యూనిటి పోలీసింగ్‌లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. అనుమానాస్పద వ్యక్తుల నుంచి బ్యాంకుకు సంబంధించిన వివరాలను అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దన్నారు. విద్యార్థులు వాహనాలను నడుపరాదని సూచించారు. విపత్కర పరిస్థితుల్లో ఉంటే 100 డయల్ చేయాలని లేని ప క్షంలో 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. అనంతరం షీ టీమ్స్ సేవలు, ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ రమేష్, ఎస్ఐ రాజన్న, కానిస్టేబుల్ అవినాష్, హెచ్‌ఎం సత్యప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కరీంనగర్ ఉమ్మడి జిల్లా రెడ్డి సంఘ కార్యవర్గాన్ని సన్మానించిన బండి సంజయ్



కరీంనగర్, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): కరీంనగర్ ఉమ్మడి జిల్లా రెడ్డి సంఘ నూతనకార్యవర్గ బాధ్యులను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ కుమార్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆర్‌బివిఆర్‌ఆర్ రెడ్డి సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు బండి సంజయ్‌ని కరీంనగర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులందరికి అభినందనలు తెలిపిన సంజయ్ వారిని ఘనంగా సన్మానించారు. రెడ్డి సంఘానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, రెడ్డి కుల బాంధవ్యులకు ఏలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి తగిన కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బివిఆర్‌ఆర్ రెడ్డి సంఘం అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి, కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర రెడ్డి, దాసరి రామ్ రెడ్డి, అశోక్ రెడ్డి, చింతిరెడ్డి రమణ రెడ్డి, బిజెపి ఎన్నికల సెల్ కన్వీనర్ బండ రమణ రెడ్డి, సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబర్ న్యాలకొండ ప్రసన్న రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలువకు పడిన గండిని వెంటనే పూడ్చాలి



వీణవంక-ఫిబ్రవరి(మనం న్యూస్): మండలంలోని కిష్టంపేట గ్రామం మీదుగా ప్రవహిస్తున్న డిబిఎం-6 ఉప కాలువ రెండు పాయలుగా చీలి ఒక కాలువ 9 ఎల్ఎల్ పేరుతో దేశాయిపల్లి ,కోర్కల్, నర్సింహులపల్లి గ్రామాల రైతులకు సాగునీరు వెళ్తుంది.శుక్రవారం ఉదయం కాలువకు గండి పడడంతో అనేక ఎకరాలు నీటమునిగాయి.తక్షణమే సాగునీటిశాఖ అధికారులు గండిని పూడ్చి రైతులకు సాగునీరు అందించాలని ఆయా గ్రామాల రైతులు కోరారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించడమేంటి?

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల శ్యాంసుందర్‌రెడ్డి**



వీణవంక-ఫిబ్రవరి (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాలను గ్రామాలలోని గ్రామ పంచాయతీలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఉపకేంద్రాలు ఉండగా విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో శిభిరాలను నిర్వహిం చడమేమిటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల శ్యాం సుందర్‌రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మామిడాలపల్లి గ్రామంలో మాట్లాడుతూ మా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఉందని అందులోకా కుండా ఉన్నత పాఠశాలలో కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారని అన్నారు. విద్యార్థులకు వార్షికపరీక్షలు సమీపిస్తున్నసమ యంలో పాఠశాలలో కంటివెలుగు నిర్వహించ్చడంతో విద్యార్థులు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, వాహనాలు పాఠశాల ఆవరణంలోకి రావడం వల్ల విద్యార్థులు లేచి నిలబడి వాహనం వెళ్లిన తరువాత కూర్చోవాల్సిన పరిస్థితి ఎదురవుతుం దన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కంటివెలుగు శిభిరాన్ని ఆరోగ్యకేంద్రం ,గ్రామపంచాయతీకి లేదా మరోఅనువైన ప్రదేశానికి తరలించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కోరారు.

## 12వ వార్డులో కంటి వెలుగు శిబిరం



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 24,(మనం న్యూస్) : పట్టణంలోని 12వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక ప్రారంభించారు.ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేసుకున్న లబ్దిదారులకు కంటి అద్దాలను, మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, ఆరోగ్య శాఖ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 24,(మనం న్యూస్) : పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం ఎంహెచ్‌డి నాయకులు మాదిగ హక్కల దండోరా రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఈ నెల 27,28వ తేదీలో దండోరా రాష్ట్ర మహాసభలు జరగనున్నట్లు తెలిపారు. ఈ సభకు రచయితలు, మేధావులు, దళిత బందవులు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శనిగరపు ప్రశాంత్, నాయకులు కాళేశ్వరపు సాల్‌మాన్ మాదిగ, వడ్డెపల్లి శ్రీనివాస్ మాదిగ, దొడ్డె రాజేంద్రప్రసాద్ మాదిగ, అంబాల సమ్మయ్య మాదిగ, మైస విష్ణు మాదిగ, ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## నేడు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం



చిగురుమామిడి,ఫిబ్రవరి 24,(మనం న్యూస్) : హుస్నాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం శనివారం జరగనున్నట్లు చైర్మన్ ఎడబోయిన రజిత తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ రామోజి కృష్ణమాచారిలు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం జరగనుందని, ఈ సమావేశానికి మంత్రి హారీష్‌రావు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్, 12 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు.

# ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలి

**జీవో 58,59,76 క్రింద పట్టాల పంపిణీ ప్రారంభించాలి**

**డిఎల్‌సి వద్ద పెండింగ్‌ఉన్న పోడు దరఖాస్తులు పరిష్కరించాలి**

**పోడు భూముల పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలి**

**అయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు కృషి చేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

పెద్దపల్లి, ఫిబ్రవరి 24(మనం ప్రతినిధి): ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. హైదరాబాద్‌నుండి శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈవీడియో సమావేశంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, అదపను కలెక్టర్ కుమార్ దీపక్‌లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యా ప్తంగా పట్టాలులేకుండా అక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం, వక్ఫ్, దేవాదాయ భూముల వివరాలను ప్రోఫార్మా 1 ప్రకారం సేకరించామని, సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం, ప్రాతిపదిక, అనుసరించాల్సిన విధానంపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్‌లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58,59 ప్రకారం ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, ఆబాది మొదలగు కారణాల వలన హోల్డ్‌లో పెట్టిన దరఖాస్తులు మరోసారి పరిశీలించాలని ప్రోఫార్మా1 ప్రకారం సేకరించిన సమాచారం, సదరు దరఖాస్తులను సరిచూసుకొని నిర్ణయం తీసుకోవాలని సీఎస్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు సీఎస్ అభినందించారు. పట్టణాలలో నిర్మాణం పూర్తిచేసిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం మరో 21వేల 787 లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉందని, జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన లబ్దిదారులను ఎంపిక చేసి వివరాలు ఆన్‌లైన్‌లో ఆప్‌లోడ్ చేయాలని, ఈప్రక్రియ మరోవారం, పదిరోజులలో పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58ప్రకారం అర్హత సాధించిన దరఖాస్తుల పట్టా సర్టిఫికెట్‌లను సిద్ధం చేసామని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు సమయం తీసుకొని వెంటనే పంపిణీకి ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వు 59ప్రకారం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. జీఓ 59కింద రుసుము పూర్తి స్థాయిలో చెల్లించిన దాదాపు 1450దరఖాస్తులు పట్టాలను స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేయాలన్నారు. జీఓ 59కు సంబంధించి రుసుము మార్చి చివరి నాటికి పూర్తి స్థాయిలో చెల్లింపులు సేకరించి పట్టాల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 76క్రింద అధికారులు పెండింగ్ దరఖాస్తుల స్క్రూటినీ 3రోజులలో పూర్తి చేయాలని, త్వరితగతిన రుసుము వసూలు చేసి మార్చి 20నాటికి పట్టాల పంపిణీని పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. పోడు భూముల పంపిణీ సంబంధించి జిల్లా స్థాయి కమిటీ వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లాలో ఆమోదించిన పోడు పట్టా వివరాలను డౌన్‌లోడ్ చేసి ఒకసారి సరి చూసుకోని పట్టా పాస్ పుస్తకాలు ముద్రణ చేయాలని సీఎస్ సూచించారు. ఆయిల్ ఫాం సాగు క్రింద ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలని, జిల్లాలో ఎంపిక చేసిన భూములలో వెంటనే ఆయిల్ పామ్ మొక్కలను నాటాలని, సంబంధిత భూముల డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎస్ అన్నారు. జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిధిలో జీఓ 76క్రింద 1372లబ్దిదారులను ఎంపిక చేసామని, పెండింగ్‌లో ఉన్న 13లక్షల రుసుము వసూలు చేసి చలాన్ జనరేట్ చేస్తామని,వారం రోజుల వ్యవధిలో పూర్తి చేసి పట్టాల పంపిణీకి సన్నద్ధం అవుతామని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్ సాగు రైతు డైరీని ఆవిష్కరించారు. ఈవీడియో సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో వెంకట మాధవరావు, రామగుండం మున్సిపల్ కమీషనర్ సుమన్‌రావు, డిఎఫ్ఓ శివయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.ప్రమోద్‌కుమార్, డిసిహెచ్‌ఎస్ డా.శ్రీధర్,జిల్లా వ్యవసాయాధికారి ఆధిరెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి జగన్మోహన్‌రెడ్డి, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## గాయత్రి డిగ్రీ,ఫీజీ కళాశాలలో
## టి.బిపై అవగాహన సదస్సు




పెద్దపల్లి, ఫిబ్రవరి 24(మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శుక్రవారం ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని గాయత్రి డిగ్రీ మరియు ఫీజీ కళాశాలలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పెద్దపల్లి జిల్లా టీబి అధికారి సుధాకర్ మాట్లాడుతూ గ్రామాలలో టీబి లక్షణాలు ఎక్కువగా కనడబుతున్న సందర్భంగా వారికి టీబిపై అవగాహన రావడానికి ఎలా ప్రయత్నించాలి టీబి లక్షణాలె ఎలా ఉంటాయి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏకారణాల వలన టీబి వస్తుంది, దానిని ఎలా అరికట్టాలి, అరికట్టడానికి ఏం చేయాలి అనేదానిపై డిగ్రీ,ఫీజీ విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డీనేటర్ కె.ప్రభాకర్, టీబి సూఫర్‌వైజర్ తిరుపతి, గాయత్రి విద్యాసంస్థల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ జె.రవీందర్,అధ్యాపకులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధే లక్ష్యం

## ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, ఫిబ్రవరి 24(మనం ప్రతినిధి)పెద్దపల్లి పట్టణ అభివృద్ధే లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని 17,18వ వార్డులలో పట్టణ ప్రగతి,మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా రూ.19.3లక్షల రూపాయల సీసీ డ్రైనేజీ మరియు ఈద్గా కాలనీ (హైటెక్‌సిటి)లో రూ.4లక్షలతో కల్వర్టు నిర్మించే పనులకు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్





మమతారెడ్డి, వార్డు కౌన్సిలర్లు కొలిపాక శ్రీనివాస్, కొలిపాక సంధ్యచిరంజీవి, కౌన్సిలర్లు షాహెద సబీర్‌ఖాన్,కో ఆప్షన్ సభ్యులు నిగార్ అంజూమ్‌జావీద్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ శివప్రసాద్, ఏఈ మనోహర్, ముదిరాజ్ కులసంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్య, వార్డు ప్రజలు కొలిపాక సంపత్, రాజేశం, శంకర్, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డిలను కౌన్సిలర్లు శాలువాతో సన్మానించారు.

## రైతుల నిరాహర దీక్ష భగ్నం

చిగురుమామిడి, ఫిబ్రవరి 24,(మనం న్యూస్) : మండలంలోని నవాబుపేట గ్రామంలోని మోయతుమ్మెద వాగు ఇసుకను హుస్నాబాద్ గౌరెల్లి రిజర్వాయర్ ప్రాజెక్కుట నిర్మాణ పనులకు ఇటీవల ప్రభుత్వ ఇనుమతి ఇవ్వడంతో శుక్రవారం వాగు వద్ద గ్రామ రైతులు నిరసన వ్యక్తం చేయగా, ఎస్ఐ సుధాకర్, పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని రైతుల నిరాహర దీక్షను భగ్నం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఊరి ఇసుక తరలిపోకుండా శాంతియుతంగా నిరసన చేస్తున్న తమను అక్రమంగా



ప్రభుత్వం పోలీసులతో అరెస్టు చేయించడం ఏమిటాన్నారు. రైతు ప్రభుత్వం అంటూ రైతుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇసుక తవ్వకాలు చేపడితే సమీప పంట పొలాలు నీరు అందక ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. ఇసుక తరలింపు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలన్నారు. పోలీసుల అదుపులో రైతులు పిల్లి తిరుపతి, ఠాగూర్ రణప్రతాప్, నరేందర్‌సింగ్, బుర్ర శ్రీనివాస్, బోయిని వంశీకృష్ణ, మంద దేవేందర్, బోయిని ప్రశాంత్‌లు ఉన్నారు.

# వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షిస్తాం

**- నగరంలో పదివేల కుక్కలున్నట్లు అంచనా**

**- కుక్కలు, పందుల బెడద నివారణకు**

**27 నుంచి ప్రత్యేక చర్యలు**

**: కరీంనగర్ మేయర్ సునీల్ రావు**



కరీంనగర్, ఫిబ్రవరి 24 (మనం న్యూస్)‌ః కరీంనగర్ ప్రజలను వీధి కుక్కల బెడద నుంచి రక్షించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. నగరంలో సంచరిస్తోన్న కుక్కలు, పందులను నివారించేందుకు ఈ నెల 27వ తేదీ నుంచి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వీధి కుక్కల బెడదపై నగర పాలక సంస్థ అధికారులతో శుక్రవారం కమిషనర్ సేవా ఇస్లావత్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్‌తో కలిసి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్‌రావు మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ లో బాలుడి పై జరిగిన కుక్కల దాడి చాలా భాదకరమని, అలాంటి పరిస్థితి నుండి నగర ప్రజలను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. కరీంనగర్ ప్రజలను కుక్కలు, పందుల బెడద నుండి రక్షించడం నగరపాలక సంస్థ ప్రధాన భాధ్యత అన్నారు. వీది కుక్కల బెడద నుండి ప్రజలకు సంపూర్ణ రక్షణ కల్పించేందు నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతుందని, ఈ అంశం పై ప్రత్యేక సమావేశంలో చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా 10 వేల వీది కుక్కలు ఉన్నట్లు ప్రథమిక అంచనాల ద్వారా గుర్తించినట్లు స్పష్టం చేశారు. జంతు సంరక్షణ నిబంధనల ప్రకారం కుక్కలను సంహరించే అధికారం లేదు కాబట్టి మున్సిపల్ చట్టం నియమ నిబంధనల ప్రకారం వీది కుక్కల పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలోనే నగరపాలక సంస్థ ద్వారా నగరంలోని పశు సంవర్ధక శాఖ హాస్పిటల్ లో కుక్కల బర్థ్ కంట్రోల్ ఆపరేషన్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి దాదాపు 2 వేల 200 వందల కుక్కలకు బర్థ్ కంట్రోల్ ఆపరేషన్ చేశామని స్పష్టం చేశారు. అనంతరం వేటర్నరీ హాస్పిటల్ చుట్ట ప్రక్కల ఉన్న ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని మా దృష్ఠికి రావడంతో ప్రస్తుతం నిలిపి వేయడం జరిగిందని తెలిపారు. కుక్కల బర్థ్ నియంత్రణ చర్యల కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ ను కోరడంతో బొమ్మకల్ శివారు ప్రాంతంలో ఇటీవలే ఒక ఎకరం స్థలాన్ని కేటాయించారని తెలిపారు. ప్రస్తుతం పలు ప్రాంతాల్లో జరుగుతున్న సంఘటనల దృష్ట్యా కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించేందుకు నగరపాలక సంస్థ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు కుక్కల బెడద నుండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం కేటాయించిన ఎకరం స్థలంలో బర్థ్ కంట్రోల్ ఆపరేషన్ కు కావల్సిన వసతి సౌకర్యాలు సమకూర్చుకొని కుక్కలకు బర్థ్ కంట్రోల్ నియంత్రణ చేస్తామని తెలిపారు. ఆ స్థలంలో ప్రత్యేక షెడ్డు నిర్మాణం చేసి, ఆపరేషన్ కోసం కావల్సిన వస్తు సామాగ్రి సమకూర్చుకోని ప్రొటక్షన్ తో కుక్కలను పట్టి జనన నియంత్రణ ఆపరేషన్ చేసి వాటికి ఆంటీ రేబిస్ ఇంజెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. నగరపాలక సంస్థ ద్వారా ప్రత్యేక నిధులు సమకూర్చుకుని త్వరలోనే ఈ ప్రక్రియ ను ప్రారంభిస్తామని తెలిపారు. నగరంలో మిగిలిన 8 వేల కుక్కలను గుర్తించి వాటికి ఆపరేషన్ ప్రక్రియ ద్వారా జనన నియంత్రణ ను నిలుపుదల చేయడం తో పాటు కుక్కల్లో ఆగ్రహం తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగరంలో కుక్కలను పెంచుకునే యజమానులు మీ యొక్క కుక్కలను మీ పరిదిలోనే పెంచుకోవాలని వాటి వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాటి ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరిగిన కుక్కల పెంపకం యజమానులే పూర్తి భాధ్యత వహించాలని సూచించారు. నగరంలో ఎక్కడైనా పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్నట్లు ప్రజలు గుర్తిస్తే ఫొటోల ద్వారా నగరపాలక సంస్థ కు సమాచారం అందించాలన్నారు. పందుల స్వైర విహారం పై సంబంధిత యజమానులతో రెండు సార్లు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి తగు సూచనలు ఇప్పటికే చేయడం జరిగిందన్నారు. పందులను మీ యొక్క ఆదీనంలోనే పెంచుకోవాలని వీధుల్లో తిరిగితే చర్యలు తీసుకుంటున్నామని తెలుపడం జరిగిందన్నారు. వారికి నెల రోజుల గడువు కూడ నగరపాలక సంస్థ ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. వీదుల్లో పందులు స్వైర విహారం చేస్తే ఇప్పటి నుండి నగరపాలక సంస్థ ఉపేక్షించదని తేల్చి చెప్పారు. మరో మూడు రోజుల గడువులోగా పందుల పెంపకం దారులు వీధుల్లో తిరుగకుండా జాగ్రత్తలు తీసుకుని పెంచుకోవాలని సూచించారు. కుల వృత్తి పేరుతో నగర ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా పందులను వీదుల్లో వదిలితే నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ స్వరూపరాణి, డిప్యూటీ కమిషనర్ త్రియంభకేశ్వర్, ఎస్ ఈ నాగమల్లేశ్వర్ రావు. సానిటేషన్ సూపర్ వైజర్ రాజమనోహార్, కార్పోరేటర్ బుచ్చిరెడ్డి, ఐలేంధర్ యాదవ్, బండారి వేణు, పిట్టల వినోద శ్రీనివాస్, సరిల్ల ప్రసాద్ నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# ఆకునూరులో ప్రజా గోస బిజెపి భరోసా




సైదాపూర్, ఫిబ్రవరి 24 (మనం న్యూస్)ః సైదాపూర్ మండలం ఆకునూరు గ్రామంలో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యాపేట జిల్లా బిజెపి ఇంచార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సొమ్ములు కేంద్ర ప్రభుత్వానిదైతే సోకులు మాత్రం కెసిఆర్ సర్కార్‌ది అన్నట్టుగా తెలంగాణలో పరిస్థితి తయారైందన్నారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు భారీగా నిధులు కేటాయిస్తున్నప్పటికీ కెసిఆర్ సర్కార్ అసమర్ధత వల్ల ప్రజలకు సక్రమంగా చేరడం లేదన్నారు. కేంద్రం అందించే నిధులు పక్కదారి పట్టిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం అన్నీ తానే చేస్తున్నట్లు ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో నిర్మిస్తోన్న వైకుంఠధామాలు, రోడ్లు, డంపింగ్ యార్డులను కేంద్రం నుంచి వచ్చిన నిధులతోనే ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. కెసిఆర్ మోసపూరిత విధానాలను ప్రజలు ఇప్పటికైనా గమనించాలని శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతోని రాష్ట్ర ప్రభుత్వం పనులు జరిపిస్తున్న ఇప్పటికి కూడా కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు అందడం లేదనే అబద్ధపు ప్రచారాలను బిఆర్ఎస్ ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, ఆకునూరు గ్రామ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ వీరమల్ల రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సంపత్, అధికార ప్రతినిధి గుర్రాల అశోక్ రెడ్డి, నాయకులు భరద్వాజ్, నెల్లి శ్రీనివాస్, సందుపట్ల రవీందర్ రెడ్డి, కత్తుల శ్రీనివాస్, బూత్ శాఖ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, అజయ్ ఆకునూర్, వార్డు సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి ఘన సన్మానం




కోనరావుపేట, ఫిబ్రవరి 24 (మనం న్యూస్)ః కోనరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన రొక్కం దేవరెడ్డిని రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా తొమ్మిది సార్లు ఏకగ్రీవంగా ఎన్నిక అవడం సంతోషంగా ఉందన్నారు. దేవరెడ్డి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో చిన్నారిపై కుక్కల దాడి

**- తీవ్ర గాయాలు**

కోనరావుపేట, ఫిబ్రవరి 23 (మనం న్యూస్)ః హైదరాబాదులో ఓ బాలుడిని వీధి కుక్కలు విచక్షణారహితంగా దాడి చేసి చంపిన దుర్ఘటన మరువకముందే ఆరు బయట ఆడుకుంటున్న మరో చిన్నారిపై కుక్కలు తీవ్రంగా దాడి చేసిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బోల్లే ఇస్సాకు రూపల కూతురు ఛరిష్మా ఆరుబయట ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేయడంతో పాప తల మీద తీవ్ర గాయాలయ్యాయి. ఈ చిన్నారికి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని రాత్రిపూట వాటిని చూస్తే ఎంతటి వారైనా జంకుతున్నారన్నారు.

చిన్నపిల్లలను కనీసం ఆరు బయటకు పంపాలంటేనే కుక్కలతో ఏ ప్రమాదం ఏ విధంగా ముంచుకొస్తుందోనని భయాందోళనకు గురవుతున్నామన్నారు. ఇప్పటికైనా మండల ఉన్నతాధికారులు గ్రామ అధికారులు స్పందించి గ్రామాలలోని కుక్కల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ



కొత్తపల్లి, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా రేకుర్తి తాటివనంలోని ఊరు పోచమ్మ తల్లి దేవాలయంలో సుదీర్ఘకాలంగా అమ్మవారి సేవ చేస్తూ ఇటీవల మరనించిన విజయపురికి చెందిన కస్తూరి తారమ్మ కుటుంబాన్ని బిజెపి సీనియర్ నాయకులు దుర్గం మారుతి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ ఊరు పోచమ్మ తల్లి దేవాలయంలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పూజ కార్యక్రమాలు నెరవేర్చడంలో తోడ్పాటునందిస్తూ వచ్చిన తారమ్మ మరణం తీరనిలోటని ఆమె సేవను కొనియాడారు. ఈ సందర్భంగా మృతురాలి పెద్ద కుమారుడు సదానందచారి, చిన్న కుమారుడు రాజు, కూతురు లక్ష్మి, మనుమడు అనిల్ లను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వడ్రంగి సంఘం రేకుర్తి గ్రామ అధ్యక్షులు దేవోజు రవీందర్, గోదారి చంద్రయ్య, పిట్టల సత్యనారాయణ, బాసం కుమార్, మహంకాళి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఖదీర్ మృతి ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి



గంభీరావుపేట, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): మెదక్ జిల్లాకు చెందిన ఖదీర్‌ఖాన్ మృతి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మైనార్టీ నాయకులు శుక్రవారం తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. అభం శుభం ఎరుగని ఖదీర్‌పై అతి క్రూరంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించారని వినతిపత్రంలో వివరించారు. విచక్షణ రహితంగా పోలీసులు కొట్టడం మూలంగా అతని శరీరంలోని అవయవాలు దెబ్బతిని చనిపోవడం జరిగిందని తెలిపారు మానవత్వం మంటగలిపే విధంగా వ్యవహరించిన పోలీసులపై విచారణ జరిపి వారి విధులనుండి శాశ్వతంగా తొలగించి వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కుటుంబానికి పెద్ద దిక్కు అయిన ఖదీర్ మృతి కుటుంబానికి తీరని లోటని ప్రభుత్వపరంగా కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.

## అంతర్జాతీయ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులకు రజత పతకం



కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24 (మ నం న్యూస్): జిల్లా కేంద్రం లోని తెలంగాణ ఆదర్శ పాఠశా లకు చెందిన విద్యార్థులు పి.విక్రమ్, చాపిడి అజయ్ అంతర్జాతీయ స్థాయి అండర్ ఆర్మ్ క్రికెట్ పోటీల్లో రజత పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఈ నెల 22 నుండి 24వ తేదీ వరకు నేపాల్ లోని పొఖ్రాన్ లో నిర్వహించిన నాల్గవ ఇండో-నేపాల్ అంత ర్జాతీయ స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించినట్లు తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు అంత ర్జాతీయ స్థాయిలో రాణించి పతకం సాధించి పాఠశాల తోపాటు జిల్లాకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణం అని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్, అజయ్ లను ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.తిరుపతి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రేమ్ కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఓయంఆర్ షీట్ లో తప్పులు దొర్లకుండా చూడాలి

### అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): టిఎస్ పి ఎస్ సి ద్వారా నిర్వహించనున్న డివిజనల్ అకౌంట్స్ అఫీసర్స్ పరీక్షలను రాసే అభ్యర్థులు ఓయంఆర్ షీట్ లలో తప్పులు దొర్లకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.వి శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చీఫ్ సూపరింటెండెంట్లు, ఎఎల్ఓ, ఎఓ లతో టిఎస్ పిఎస్సి ద్వారా ఈ నెల 26 న నిర్వహించనున్న డివిజనల్ అకౌంట్స్ అఫీసర్స్ పరీక్ష నిర్వహణ, చేపట్టవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, డివిజనల్ అకౌంట్స్ పరీక్షలను రాసే 15వేల95 మంది అభ్యర్థుల కొరకు నాలుగు ప్రభుత్వ, 28 ప్రైవేటు కళాశాలల్లో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు రూట్లవారిగా ఏడుగురు లైజనింగ్ అధికారులు, 32 మంది అసిస్టెంట్ లైజనింగ్ అధికారులను, 32 మంది చీఫ్ సూపరింటెండెంట్లను నియమించడం జరిగిందన్నారు. ఓయంఆర్ షీట్ లో వివరాల నమోదు, జంబ్లిగ్ విధానంలో తప్పులు దొర్లకుండా పటిష్టమైన చర్యలను చేపట్టాలని టిఎస్పిఎస్సీ ఆదేశించిందని, అందులో భాగంగా పరీక్షా కేంద్రంలో సమయానికి ముందే ఓయంఆర్ షీట్ పై అభ్యర్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. 26న ఉదయం, మధ్యాహ్నం నిర్వహించే పరీక్షలకు సంబంధించిన పశ్రాపత్రాలను ఎప్పటికప్పుడు తీసుకువెళ్లాలన్నారు. ఉదయం 9:45 గంటల తరువాత ఎవరిని కేంద్రంలోనికి అనుమతించకూడదని తెలిపారు. సమయంలోగా అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోనికి వచ్చేలా కేంద్రాల వద్ద మైకు ద్వారా తెలియజేయాలన్నారు. పరీక్షాకేంద్రాల్లో ఖచ్చితంగా సిసి కెమెరాలు ఉండేలా చూడాలని, చీఫ్ సూపరింటెండెంట్లు ప్రశ్నాపత్రాలను సిసి కెమరాలో స్పష్టంగా కనిపించేలా తెరవాలని తెలిపారు. ఏదైన కారణాల వలన ఓయంఆర్ షీట్ పాడైపోయినట్లయితే జిల్లా కలెక్టర్‌కు వెంటనే తెలియజేయాలని, కలెక్టర్ అనుమతి ఇచ్చిన తరువాతే అభ్యర్థికి మరో ఓయంఆర్ షీట్ ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెటల్ డిటెక్టర్లు, మెడికల్ క్యాంపులను నిర్వహించాలని తెలిపారు. ఎటువంటి సమస్యలు లేకుండా పకడ్బందిగా పరీక్షలు జరిగేలా పటిష్ట ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ నారాయణ, టిఎస్పిఎస్సీ సెక్షన్ అధికారి అక్తర్ అలీ, చీఫ్ సూపరింటెండెంట్ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## థర్డ్ డిగ్రీ ప్రయోగంతోనే ఖదీర్ మృతి

### - బాధ్యులైన పోలీసులపై చర్యలు చేపట్టాలి

### : బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ పాషా



కరీంనగర్, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): మెదక్ జిల్లా కు చెందిన ఖదీర్ ను పోలీసులు చిత్రహింసలు చేసి, థర్డ్ డిగ్రీ ప్రయోగించడంతోనే మృతి చెందాడని, అతిగా ప్రవర్తించి ఖదీర్ మృతికి కారణమైన పోలీసులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల ని బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ పాషా డిమాండ్ చేశారు. కరీంనగర్ లో జరుగుతున్న బిజెపి శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో భాగంగా ఆయన ఖదీర్ మృతి పై విచారణ వ్యక్తం చేసి మాట్లాడారు. మెదక్ జిల్లాకు చెందిన ఖదీర్ పై దొంగతనం, చైన్ స్నాచింగ్ కేసులో పోలీసులు స్టేషనుకు పిలిపించి ఇష్టం వచ్చిన రీతిలో చితకబాది థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, పోలీసుల దెబ్బలు తాళలేక ఖదీర్ అనారోగ్యం బారిన పడ్డాడని తెలిపారు. అస్వస్థతకు గురైన ఖదీర్ కు స్థానికంగా వైద్యం చేయించినప్పటికీ ప్రమాదకరమైన గాయాలుండడంతో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సూచన మేరకు హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారని పేర్కొన్నారు. పోలీసులు కొట్టిన దెబ్బలకు ఖదీర్ ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని మృత్యువాత పడ్డారని తెలిపారు. మెదక్ జిల్లా నిరుపేద కుటుంబానికి చెందిన ఖదీర్ భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి జీవిస్తుండేవాడని, ఖదీర్ మృతితో వారి కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ ఘటనకు పోలీసులు పూర్తి బాధ్యత వహించాలని, రోడ్డున పడ్డ ఖదీర్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఖదీర్ మృతికి కారణమైన పోలీసులపై తగిన విచారణ చేపట్టాలని నేషనల్ మైనార్టీ కమిషన్ కు తగిన ఆధారాలతో లోగడనే ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నిరుపేద ఖదీర్ కుటుంబాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తగినచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## జాతీయ స్థాయి మెగా పోటీలకు పారామిత విద్యార్థుల ఎంపిక



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): వచ్చేనెలలో జార్ఖండ్ రాష్ట్రంలో జరుగనున్న జాతీయస్థాయి అండర్-14 బాల బాలికల సబ్ జూనియర్స్ మెగా ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ప్రశాంత్ తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థుల అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ఇటీవల ఆదియోగి పరమేశ్వర్ యోగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కూకట్ పల్లి శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం నిర్వహించిన, రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ యోగా చాంపియన్ షిప్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలలో 2వ తరగతి విద్యార్థి శ్రీహాస, 4వ తరగతి విద్యార్థి సి. హెచ్. శ్లోక శ్రీలకు బంగారు పతకం, 7వ తరగతి విద్యార్థి ఎ.ఆర్థికకు రజత పతకం, 5వ తరగతి విద్యార్థి ఎ.ఆకృతికి కాంస్య పతకం, 7వ తరగతి విద్యార్థి రిదేష్ ఐదో స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఎంపికైన విద్యార్థులతో పాటు యోగా శిక్షకుడు కె. రాజశేఖర్ ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు అనూకర్ రావు, వినోదరావు, రశ్మిత, ప్రసూన, రాకేశ్, వియుఎం.ప్రసాద్, హన్మంతరావులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, ఆనందకమలాకర్, కవిత ప్రసాద్, కో-ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్లాష్ మాబ్



కొత్తపల్లి, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): కరీంనగర్ శివారులోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో త్రిబుల్ ఇ బ్రాంచి విద్యార్థులు శుక్రవారం కళాశాల ఆవరణలో ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాలల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో మంచి నైపుణ్యాన్ని సాధించాలని సూచించారు. తద్వారా విద్యార్థులు పోటీ ప్రపంచంలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశాలు మెరుగు పరచు కోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేందర్ సింగ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాధాకృష్ణ, వివిధ విభాగాల అధిపతులు బలరాం, డాక్టర్ ప్రవీణ్ కుమార్, కిషోర్, శ్రీధర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రేకుర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మహర్దశ

కొత్తపల్లి, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): తెలంగాణలో ప్రసిద్ధ ఆలయంగా రేకుర్తిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వెలుగొందనుందని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న నిధులతో ఈ ఆలయానికి మహర్దశ పట్టనుందన్నారు. శుక్రవారం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ముఖ ద్వారా ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ ప్రపంచంలో స్వయంభువుగా సుదర్శన చక్రంతో వెలిసిన లక్ష్మీనృసింహస్వామి ఆలయాలు రెండు ఉండగా, అందులో ఒకటి ఈ రేకుర్తి ఆలయం అని పేర్కొన్నారు. రేకుర్తి నరసింహుడిని దర్శించుకోవడానికి భక్తులు కాలినడకన వెళ్లేవారని మంత్రి తెలిపారు . గుట్టపై లక్ష్మీ నరసింహుడు వెలసిన నాటి నుంచి నేటివరకు గుట్టపై ఉన్న కోనేరులో నీరు ఇప్పటి వరకు ఎండిపోలేదని, ఇది ఇక్కడి ప్రత్యేకతగా చెప్పుకుంటారని మంత్రి గుర్తు చేశారు.

**:మంత్రి గంగుల ప్రత్యేక చొరవతో ఘాట్ రోడ్డు పనులు:**

కరీంనగరానికి ఆనుకుని ఉన్న రేకుర్తి గ్రామ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఘాట్ రోడ్డు నిర్మాణానికి మంత్రి గంగుల కమలాకర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు స్పెషలిస్ట్ ఇంజనీర్లు, స్థపతులతో ప్రణాళికలు రూపొందించి గుట్టపైకి సామాన్య భక్తులు పైకి వెళ్లి దర్శించుకునేందుకు వీలుగాఘాట్ రోడ్డు పనులు పూర్తి చేశారు. ఆటోలు, మోటార్ సైకిల్ సైతం గుట్టపైకి వెళ్లడంతో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి మరింత శోభ సంతరించుకుంది. ఘాట్ రోడ్డు నిర్మాణానికి నిర్మాణానికి ముఖ్యమంత్రి కృషితో ప్రభుత్వం 10కోట్ల .88 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై సునీల్ రావు, జడ్పీటిసి సభ్యులు పిట్టల కరుణ రవీందర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కార్పొరేటర్లు మాధవి కృష్ణ గౌడ్, ఏదుల్లా రాజశేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ సర్పంచ్ నందెల్లి ప్రకాష్, పంచాయతీ రాజ్ ఏఈ రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కు ఘన సన్మానం



కరీంనగర్, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): బిజెపి ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలోనే బిజెపి రానున్న ఎన్నికల బరిలోకి దిగుతుందని కేంద్ర అధిష్టానం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో శుక్రవారం కరీంనగర్‌లో నగర పశ్చిమజోన్ బిజెపి అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నగరంలోని మహాశక్తి దేవాలయంలో బండి సంజయ్‌కుమార్‌ను బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడీ, అమిత్ షా, నడ్డా నాయకత్వంలో, రాష్ట్రంలో బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం, మద్దతుతో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, నాయకులు ఎడమ సత్యనారాయణ రెడ్డి, జానపట్ల స్వామి, ఈ రెడ్డి తిరుమలరెడ్డి, ఉప్పరపల్లి శ్రీనివాస్, చిట్టారెడ్డి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## వరదరాజన్ సేవలు మరువలేనివి



మెట్‌పల్లి, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): జర్నలిస్టు వరదరాజన్ పత్రికారంగానికి చేసిన సేవలు మరువలేనివని మెట్ పల్లి పాత్రియులు అన్నారు. ఈనెల 22 బ ఆకస్మికంగా గుండె నొప్పితో మరణించిన పాత్రికేయులు వరదరాజన్ సంతాప సభను శుక్రవారం టియూడబ్ల్యూజే మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు ఈ సంతాప సభకు పలు యూనియన్ల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల పై నుండి వరదరాజన్ పత్రికారంగంలో సేవలందించి, పట్టణంలోని ప్రెస్ క్లబ్ కు పలు సేవలు సహాయ సహకారాలు అందించారన్నారు. ఆయనతో ఉన్న సంబంధాన్ని పలువురు గుర్తు చేసుకున్నారు ఈ సంతాప సభలో టియుడబ్ల్యూజె జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి, మనం దినపత్రిక మెట్ పల్లి డివిజన్ ఆర్సి ఇంచార్జ్ దాసం కిషన్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ మాజీ ఉపాధ్యక్షుడు ఆగ సురేష్, ప్రెస్ క్లబ్ మాజీ కార్యవర్గ సభ్యులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్, జంగం విజయ్, జర్నలిస్టులు అమ్ముల ప్రవీణ్, కోరమంతుల నరేందర్, వసీం, కృష్ణ, గంగ శ్రీనివాస్, అదిల్, రాజేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ స్మైల్ సంస్థ కి రక్షక్ 2023 జాతీయ అవార్డు



సుల్తానాబాద్,ఫిబ్రవరి 24 మనం న్యూస్ : మిషన్ స్మైల్ ఆర్గనైజేషన్, తెలంగాణ వారు రక్షక-2023 అవార్డుకు ఎంపికయ్యారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ భాగంగా ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణ,ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తదానం చేసినందుకు నేషనల్ ఇంటిగ్రేటుడ్ ఫోరం ఆఫ్ ఆర్టిట్స్ అండ్ యాక్టివిటిస్(నిఫా) అనే అంతర్జాతీయ సంస్థ మిషన్ స్మైల్ ఆర్గనైజేషన్ ను అవార్డుకు ఎంపిక చేసింది. ఈ నెల 26న హర్యానాలోని కర్నాల్లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి మనోహర్ లాల్ చేతుల మీదుగా మిషన్ స్మైల్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంగిపెల్లి విద్యాసాగర్ అవార్డు అందుకోనున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించిన అధికారులు ప్రజాప్రతినిధులు



సుల్తానాబాద్,ఫిబ్రవరి 24 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కాసర్ల అంజలి అనంతరెడ్డి ఎంపీడీవో శశికళ,ఎంపిఓ ఫయాజ్ అలీ ఎంపిటిసి నిర్మల,మండల ప్రత్యేక అధికారి నారాయణ,ఉపసర్పంచ్ ఎనగంటి రాజు,తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ కాసర్ల అనంతరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అందత్వం అనేది లేకుండా రూపుమాపాలని సూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అనిత,సూపర్వైజర్ వెంట్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మహేందర్, ఆప్తా మలాజిస్ట్ అఖిలేశ్వరి,ఏఎన్ఏలు వీణ, రాజేశ్వరి ,భారతి,డిఈ శ్రీలత,ఆశా కార్యకర్తలు పద్మావతి ,కళావతి,కమల,స్వరూప,శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో సాయిబాబా చందనోత్సవం



రామగిరి,ఫిబ్రవరి 24 మనం న్యూస్ : సెంటినరీకాలనీ రాంనగర్‌లో గురువారం రాత్రి షిర్డీ సాయిబాబా చందనోత్సవం ఘనంగా నిర్వహించారు. సాయిబాబా దేవాలయం నుండి పల్లకి సేవలో బాబా విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొని వచ్చి రాంనగర్ మహారాజ గణపతి మండపంలో పూజారులు వేణు మనోహరాచార్యులు,శ్యామ్ సుందరాచార్యులు ఘనంగా చందనోత్సవమ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లె ప్రతిమ పీవీరావు,గంట పద్మ వెంకట రమణా రెడ్డి,వైస్ ఎంపీపీ కాపరబోయిన శ్రీదేవిభాస్కర్,వార్డు సభ్యులు చిట్టవేన స్వప్న తిరుపతి,కుంట సదా లక్ష్మి, స్థానిక యువ నాయకులు అల్లి రమేష్,బత్తిని ప్రశాంత్, కాటం సత్యం, రామిడి వెంకటేశ్వర్లు,బోగే సతీషగుండా శ్రీనివాస్, సారంగపాణి,మత్తమరి రవి,పున్నం మణి,కోదురుపాక సాయి, సముద్రాలా తిరుపతి,బండి రంజిత్,ఉప్పుల వెంకటేశ్వర్లు, గుండా కుమార్ పాల్గొన్నారు.

## యువత ఊర్లలో కాదు.. ఉద్యోగాల్లో ఉండాలి

**- ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు చేయూతనందిస్తా**

**డాక్టర్ గోలి మోహన్**



కోనరావుపేట, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): చదువుకున్న యువత ఊర్లలో ఉండడం కాదు, ఉద్యోగాల్లో ఉండాలని డాక్టర్ గోలి మోహన్ పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అన్ని విధాలా చేయూతనందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో మున్నూరు కాపు సంఘం, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాలక్ష్మి అమ్మవారి జాతరకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోహన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా కలిసికట్టుగా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. చదువుకున్న యువకులు ఆర్థికంగా ఎదగాలని, ఉన్నతమైన చదువులకు అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడాలాంటి దేశాలకు వెళ్లి వారి గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామంలో ఆర్థిక పరిస్థితులు బాగాలేక చదువుకోవాలనే తపన ఉన్న విద్యార్థులకు తాను ఎల్లవేళలా తోడు ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరే లత మహేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘ నూతన కార్యవర్గం



తిమ్మాపూర్, ఫిబ్రవరి 24 (మనం న్యూస్): ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మానకొండూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కిన్నెర సతీష్, మండల ఉపాధ్యక్షులుగా దుర్గం శ్రీనివాస్‌లను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు సాంబారి కొమురయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్‌లు తెలిపారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ సర్పంచ్ బోయిని కొమురయ్య నివాసంలో శుక్రవారం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండల శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులను నియోజకవర్గ, మండల కమిటీలో నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సంఘం పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు, రేణికుంట సర్పంచ్ బోయిని కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వంతడుపుల సంపత్, వచ్చునూర్ సర్పంచ్ ఉప్పులేటి ఉమరాణీ, నల్లగొండ ఎంపిటిసి సభ్యులు కవ్వంపల్లి పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కోయడ మురళి, మండల అధ్యక్షులు పారునంది జలపతి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుంబల లత, నియాజకవర్గ అధ్యక్షులు గంగిపెల్లి సంపత్, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి నందకిషోర్, బుర్ర సోము, గడ్డం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ క్రికెట్ జట్టుకు

# ఎంపికైన సింగరేణి ఉద్యోగిని

### అభినందించిన ఆర్జీ-3 జీఎంటివి రావు

రామగిరి,ఫిబ్రవరి 24 మనం న్యూస్ : క్రికెట్‌లో సింగరేణి సంస్థ తరుపున కోల్ ఇండియా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిబ కనబరచి ప్రభుత్వ (పబ్లిక్ సెక్టార్) జట్టుకు 18వ సారీ ఎంపికైన ఏఎల్‌పీ గనిలో ఎలక్ట్రీషియన్ గావిధులు నిర్వహిస్తున్న వీర్ల సంపత్‌ను శుక్రవారం జీఎం కార్యాలయం నందు ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ టి.వెంకటేశ్వరరావు శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఫిబ్రవరి 27 నుండి మార్చి 4 వరకు రాంచీలో ట్రైనింగ్ క్యాంప్ ఉంటుందని, అలాగే మార్చి 13 నుండి 18 వరకు టోర్నమెంట్ నిర్వహించనున్నారు. జీఎం మాట్లాడుతూ ప్రతిబవంతులైన క్రీడాకారులను మన సింగరేణి ఎప్పుడు ప్రోత్సాహిస్తుందని,ప్రభుత్వ రంగ (పబ్లిక్ సెక్టార్) జట్టుకు ఎంపికైన ఉద్యోగి మన ఏరియా అయినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందినిస్తున్నారని ఏరియా జనరల్ మేనేజర్ టి.వెంకటేశ్వరరావు అన్నారు. ఇదే స్ఫూర్తితో ఆడుతు సింగరేణి సంస్థ పేరును దేశవ్యాప్తంగా మారుమోగేలా చేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమములో ఏరియా రక్షణ అధికారి సిహెచ్ వెంకటరమణ,ఐఈడి, డిజిఎం కే.చంద్రశేఖర్,ఎస్ఈ పర్చేస్ ఈ నాగేశ్వర్ రావు,డివైపి ఎంలు ఎం.రవీందర్‌రెడ్డి,



కే.మారుతి,సీనియర్ పి.ఓడి నాగేశ్వర్‌రావు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని,ఫిబ్రవరి 24 మనం న్యూస్ : మంథని మున్సిపల్ పరిధిలోని నృసంహి శివ కిరన్ గార్డెన్‌లో కరీంనరగ్ ప్రముఖ పురోహితులు మంగళంపల్లి వేణుగోపాల శర్మ- సీతల కుమారుడు షిపి విస్టా- పూజితల వివాహ వేడుకల్లో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ



మంథని,ఫిబ్రవరి 24 మనం న్యూస్ : మంథని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో దుద్దిళ్ళ శ్రీనుబాబు జన్మదినం సందర్భంగా శుక్రవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, బండ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిదులు, మాజీ ప్రజాప్రతినిధులు,అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీని చింపిన వారిని కఠినంగా శిక్షించాలి



కాల్వశ్రీరాంపూర్ ,ఫిబ్రవరి 24 మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్,మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీని గురువారం రోజున రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చింపడాన్ని మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి మునీర్ శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. కచ్చితంగా టిఆర్ఎస్ పార్టీ వారై ఉంటారని వారు అభిప్రాయంగా వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలు చింపిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,గజనవేన సదయ్యయాదవ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్,అల్లం దేవేందర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్‌లకు సన్మానం



రామగిరి,ఫిబ్రవరి 24 మనం న్యూస్ : కమాన్‌పూర్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన దాసరి రాయలింగు, డైరెక్టర్ లుగా నియమితులైన లింగారెడ్డి (రైస్‌మిల్),కోలేటి సత్తయ్య(రైస్‌మిల్) ను శుక్రవారం నాడు రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,కల్వచర్ల సర్పంచ్ గంటా పద్మ వెంకటరమణరెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ధర్మల రాజసంపత్,కొలేటి శివ,వార్డు సభ్యులు తన్నీరు. ప్రదీప్,జార్తి శేఖర్,ఆసం తిరుపతి,గుమ్మడి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో స్టాఫ్ రిపోర్టర్లు & రిపోర్టర్లు గా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగు భాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

మంచిర్యాల, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలలో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు రిపోర్టర్లు కావలెను.
అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన,
కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు
కె. తిరుపతి రెడ్డి
సెల్ : 83339 98076